


# మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




బుధవారం 23 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 3

## మిల్లర్లపై దాడులను నిలిపివేసి ప్రభుత్వం చర్చలు జరపాలి





**-రారైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొండమీది గోవిందరావు**

**-రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు**

భానుపురి/ సూర్యాపేట కలెక్టరేట్

రైస్ మిల్లర్ల పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ టాస్కోర్స్ ఆకస్మిక దాడులను వెంటనే నిలిపివేసి మిల్లర్లతో ప్రభుత్వం జరిపి చర్చలు పరిష్కరించాలని రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొండమీది గోవిందరావు, కార్యదర్శి నరసింహ రావు డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద మంగళవారం నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. సీఎంఆర్ ఒప్పందాన్ని ఇరుపక్షాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా రూపొందించాలని, టెస్ట్ మిల్లింగ్ ద్వారా అవుట్ బర్న్ రేషియోను ఖరీఫ్, రబీ పంటలకు వేరువేరుగా నిర్ధారించి క్వింటాల్ ధాన్యానికి బిల్లింగ్ చార్జీని 150కు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2014 నుంచి రావాల్సిన సివిల్ సప్లై మిల్లింగ్ ట్రాన్స్పోర్ట్ డ్రై యేజ్ చార్జీలను చెల్లించి, 25% పెనాల్టీ, 12 శాతం వడ్డీని మాఫీ చేయాలని కోరారు. 2022, 23 రబీ టెండర్ ధాన్యం ధర న్యాయబద్ధంగా నిర్ణయించి రైస్ మిల్లులను వ్యవసాయ అనుబంధ సంస్థలు గా గుర్తించి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని సరఫరా చేసి ధాన్యం నాణ్యతకు అనుగుణంగా బియ్యం రేషియోను నిర్ధారించాలని తెలిపారు. ప్రభుత్వ విధానాల వల్ల నష్టపోయి డిఫాల్ట్ అయిన మిల్లర్లకు లెక్కలు పూర్తిగా తేల్చి బకాయిలు నాలుగు విడతలుగా చెల్లించాలని, ఖరీఫ్ ధాన్యాన్ని పూర్తిగా రా రైస్ గా, రబీ ధాన్యాన్ని పూర్తిగా బాయిల్డ్ రైస్ గా స్వీకరించి ఎఫ్ సిఐ కఠినమైన నిబంధనలను సడలించి రైస్ మిల్లర్ల 13 డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రా రైస్ మిల్లెట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి వంగవీటి నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బచ్చు ఉపేందర్, చౌగాని బిక్షపతి, గౌరవ సలహాదారులు కాసాని వెంకటేశ్వర్లు, వజ్ర రైస్ మిల్ నిర్వాహకులు వట్టె జానయ్య యాదవ్, మల్లారెడ్డి, మధు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



భానుపురి/ సూర్యాపేట కల్చరల్

వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శ్రీ వేదాంత భజన మందిర దేవాలయ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ శ్రీ వేదాంత భజన మందిరంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, ఓరుగంటి చంద్రశేఖర్, సుమన్, వాస కృష్ణ, షీలా శంకర్, ధరూరి రాఘవాచార్యులు, గోమటం రాఘవాచార్యులు, హేమలత, హైమలత, శోభారాణి, గోదాదేవి, మౌనిక, లతాంజలి, రేణుక, నరసింహారావు, జ్యోతి, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రెన్ ఉద్యమం ఉధృతం చేయాలి



భానుపురి/సూర్యాపేట టౌన్

జాతీయ రహదారి వెంట మంజూరైన బుల్లెట్ ట్రైన్ సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా తెలిపారు. బుల్లెట్ ట్రైన్ సాధన కమిటీ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష 40 వ రోజు మంగళవారం దీక్షలో కూర్చున్న సామాజికవేత్తలకు సంఘీభావం తెలిపి వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఈ దీక్షలు అన్ని వర్గాలు ఉద్యమానికి సహకరించేందుకు పాల్గొనాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మార్జున్, వెలుగు వనిత, బూర వెంకటేశ్వర్లు, జర్నలిస్టు కందుకూరి యాదగిరి, సట్టు నాగయ్య, యార్కచర్ల శోభారాణి, ఖాసీం,నల్లగొండ నాగయ్య,గుంటి శ్రీనివాస్, వాసుదేవరావు,నాగవెల్లి కరుణాకర్,గుంటి కీర్తన లు ఈ దీక్షలో కూర్చోగా సూర్యాపేట పట్టణానికి చెందిన పలువురు పాస్టర్లు సంఘీభావం తెలిపారు. వారిలో పాస్టర్లు జాన్ మార్క్, గోవర్ధన్, సామెల్ కిరణ్, బాబురావు, కరుణాకర్, డేవిడ్ రాజు, సాల్మన్ నాయక్, ఎజ్రా, జాక్సన్, ఏసు పాదం ,రాబర్ట్, దానియేలు, ఏలియా, జీవరత్నం ,లాజర్, నాగేష్ పాల్, పెరికదాసు, సతీష్, తదితరులు

## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు





**-భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు**

**-చైర్‌పర్సన్ నివేదిత లక్షాది, కమిషనర్ హన్మంత రెడ్డి**

భానుపురి/సూర్యాపేట టౌన్

వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సూర్యాపేట మున్సి పాలిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి, కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి లు తెలిపారు. బుధవారం (23 న) నిర్వహించనున్న నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతు న్నామని పేర్కొన్నారు.నిమజ్జనం కోసం చెరువు కట్టపై మూడు భారీ క్రేన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల భద్రత కోసం చెరువు కట్టపై లైటింగ్, భారీ కేడింగ్‌తో పాటు అనౌన్స్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమజ్జన వాహనాలు సులభంగా రాకపోకలు సాగించేలా ప్రధాన రహదారులపై ఉన్న గుంతల్లో గ్రావెల్,డస్ట్ పోసి రహదారులను సరిచేసు_్తన్నట్లు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ప్రధాన కూడళ్లలో తాగునీటి ఏర్పాట్లు చేస్తున్నామని, నిమజ్జన వాహనా లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను ఇప్పటికే తొలగిం చినట్లు చెప్పారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు పూజా సామగ్రిని చెరువులో వేయకుండా, చెరువు కట్టపై మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన సిబ్బందికి అందజేయాలని సూచించారు. పూజా సామగ్రిని చెరువులో వేయవద్దని భక్తులకు విజ్ఞప్తిచేశారు. నిమజ్జన కార్యక్రమం నిర్వహణ కోసం మున్సిపాలిటీ నుంచి మొత్తం 332 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రజలు మున్సిపాలిటీకి సహకరి స్తూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని కోరారు.కార్యక్రమ ఏర్పాట్లను మున్సిపల్ ఈఈ ఎం. కిరణ్, డీఈ ప్రణయ్‌రెడ్డి, ఏఈ తిరుమలయ్య,



ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, జూనియర్ అసిస్టెంట్లు ఎం.డి. గౌసుద్దిన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, సయ్యద్ సమ్మి తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

## మూసి నీటిని విడుదల చేయాలి

**-కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా**

**-అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్





సూర్యాపేట మండల పరిధిలోని తాళ్లకాంపాడు, పెన్ పహాడ్ మండల పరిధిలోని సింగిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన రైతులు మూసి ప్రాజెక్టు పరిధిలో 36, 37, 38, 40, తూముల కింద సుమారు 300 ఎకరాల వరి పొలాలను సాగు చేశామని కానీ మూసి నీరు రాక పొలాలు ఎండిపోతున్నాయని మంగళవారం మూసి నీటిని విడుదల చేయాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ హరి సింగ్ కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవక ఎల్ నినో ప్రభావంతో కుంటల్లో, చెరువుల్లో నీళ్లు లేక తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. మూసి సాగు నీటిని కొన్ని రోజులు ఇచ్చి అర్ధాంతరంగా నీటిని నిలిపివేయడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వేల రూపాయలు పెట్టి పెట్టుబడులు పెట్టి వరి పొలాలను సాగు వేశామని ప్రభుత్వం తక్షణమే స్పందించి మూసి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తాళ్ల ఖమ్మంపహాడు, సింగిరెడ్డిపాలెం గ్రామాల రైతులు ఎలక సైదులు, కాసర్ల లింగారెడ్డి,బి, సీతారాములు, యానాల సత్యం, పేర్ల లింగయ్య, జి, ఎలమంచయ్య, కె, నరసయ్య, జి, గణేష్, జి, శివ, ఎం, మహేష్, జి, సతీష్,, కొమ్మ సైదులు, పేర్ల చిన్న వెంకన్న, గుండాల రాంబాబు, గుండాల లింగయ్య, కొమ్మ లింగయ్య, పేర్ల మల్లయ్య, పి, లింగయ్య, కె, గోపయ్య, నామ రవి, జి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవరశెట్టి నాగరాజు జన్మదిన వేడుకలు



భానుపురి/సూర్యాపేట టౌన్

విద్యావేత్త, సామాజిక సేవకులు దేవరశెట్టి నాగరాజు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేవరశెట్టి నాగరాజు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ, విద్యలో రాణించడం తో పాటు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజ సేవలో ముందు ఉంటున్నారని తెలిపారు. ఈ వేడుకలలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# భగవద్గీత సర్వ మానవాళికి జీవిత మార్గదర్శిని







భానుపురి /సూర్యాపేట కల్చరల్

శ్రీకృష్ణుడు ప్రబోధించిన భగవద్గీత సర్వ మానవాళికి జీవిత మార్గదర్శిని అని సద్గురు శ్రీ నిత్య శుద్దానంద స్వామి క్షేత్రం శ్రీరామదూతా శ్రమం ఆమనగల్లు సంస్థాపకులు శ్రీ శివానంద స్వామి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ గల శ్రీ రామాలయంలో 12 వ శుద్ధ ఏకాదశి గీత పారాయణంలో పాల్గొని వారు ప్రసంగించారు. కురుక్షేత్ర రణరంగంలో అర్జునుడు విషాదంలో మునిగిపోయినప్పుడు, శ్రీకృష్ణ పరమాత్ముడు అందించిన ఈ బోధనలు నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరి ఒత్తిడిని, అజ్ఞానాన్ని తొలగించడానికి ఉపయోగపడుతున్నాయని అన్నారు.మనం చేసే ప్రతి పనిలో ఫలితంపై ఆశపెట్టుకోకుండా కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. జీవితంలో సుఖాలు, కష్టాలు, గెలుపోటములు ఏవైనా ఎదురైనప్పుడు మనిషి ఒకేలా ఉండాలని అన్నారు.మనలో దాగి ఉన్న అనంతమైన శక్తిని పుణ్య కార్యాలకే ఉపయోగించాలని అన్నారు.అంతటి శక్తిని సత్కార్యాలకే కోసం వినియోగించేందుకు భగవద్గీత ప్రవచనాలు దోహదపడుతాయని అన్నారు.ప్రతి మానవుడు తన పరిధిలో ధర్మాన్ని ఆచరించడమే ఆ భగవంతునికి ఇచ్చే గొప్ప అర్చన అని అన్నారు. భగవద్గీతను పఠించడం,ఆ పరమాత్మ దివ్య వాణిని వినడం అనేది మన పూర్వజన్మ సుకృతమని తెలిపారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, శాంతిని, సద్భావనను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అంత ముందు సామూహిక గీతా పారాయణం తో పాటు హనుమాన్ చాలీసా పారాయణాన్ని నిర్వహించారు. గోరంట్ల శ్రీనివాస్ శారద ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం అధ్యక్షులు గుండా శ్రీధర్ ప్రధాన కార్యదర్శి ఉప్పల సత్యనారాయణ కోశాధికారి మానం స్వర్ణ సింగ్ భక్తులు నాగవెల్లి ప్రభాకర్, నాగవల్లి దశరథ, గోరంట్ల మోహన్, గుమ్మడ వెళ్ళి రామ నరసయ్య, శ్రీరంగం రాము, కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాథ్, తీరిటపల్లి సతీష్, గాలి అరవింద్, చల్లా గోపి, ప్రేమలత, అనిత, పద్మ, సువర్ణ లక్ష్మి, చంద్రావతి, గాయత్రి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతినే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



భానుపురి/సూర్యాపేట కల్చరల్

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని శ్రీహాన్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ గిరిధర్ రెడ్డి, డాక్టర్ విజితా రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీహాన్ హాస్పిటల్ వద్ద నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కోరారు.కార్యక్రమంలో శ్రీహాన్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ గణేష్, డాక్టర్ రాధిక, డాక్టర్ శిల్పా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంచల శ్రీనివాస్ మృతికి వట్టే జానయ్య యాదవ్ సంతాపం



భానుపురి/సూర్యాపేట టౌన్

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ చంచల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. వారి పార్థివ దేహానికి బీసీ ఉద్యమ నాయకులు వట్టే జానయ్య యాదవ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుంభం నాగరాజు, వల్లల సైదులు యాదవ్, బోలె సైదులు, కుంభం వెంకన్న యాదవ్, లింగాల సైదులు, సుమన్ నాయక్ కోటేశ్ యాదవ్, విజయ్, మాలోత్ వెంకన్న, కలగని వెంకన్న, వట్టే లింగరాజు,చంప్ల నాయక్ బంగర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట ఆర్ డి ఆర్ టూర్ అండ్ ట్రావెల్స్ ఫోర్ వీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



భానుపురి/సూర్యాపేట టౌన్

ఐ ఎన్ టి యు సి యూనియన్ అనుబంధం సూర్యాపేట ఆర్డీఆర్ టూర్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఆర్డీఆర్ టూర్ ట్రావెల్స్ ఫోర్ వీలర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణను నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అన్నిదానాల్లో అన్నదానం గొప్పదని ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ, ఆర్ డి ఆర్ టూర్ అండ్ ట్రావెల్స్ ఫోర్ వీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని పాపయ్య గౌడ్, మాజీ అధ్యక్షుడు షారూక్, వ్యవస్థాపక అధ్యక్షుడు జంగ మహేష్, నాయకులు బంటు చొక్కయ్య గౌడ్, పిల్లల శ్రీనివాస్, సిద్ధిక్, రాపర్తి నాగరాజు, కప్పల ఉపేందర్, బచ్చలకూరి ప్రసాద్, పెరుమాళ్ళ ప్రవీణ్, ధరావత్ మధు, రాపర్తి మహేష్, తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నవరాత్రులతో సూర్యాపేటకు ఆధ్యాత్మిక శోభ

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేట జిల్లా కేంద్రంలో కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పట్టణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.మంగళవారం రాత్రి సూర్యాపేట పట్టణంలోని 14వ వార్డు స్నేహ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, జిల్లా నాయకులు పంతంగి దశరథ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద సర్వోత్తమ్ రెడ్డిప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు ప్రారంభమైన నాటి నుంచి నిమజ్జనోత్సవం వరకు ఉత్సవ కమిటీలు భక్తులకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. గణేష్ ఉత్సవాల ద్వారా ప్రతి ఒక్కరిలో భక్తిభావం, ఆధ్యాత్మిక చింతన పెంపొందుతుందని పేర్కొన్నారు.

## వైద్య విద్యార్థుల పరిశోధనా దిక్సూచి శరీర దానం

భానుపురి/సూర్యాపేట టౌన్



ఒక వ్యక్తి తన మరణానంతరం పార్థివ దేహాన్ని దానం చేయడం వలన అంతటి మహోన్నత ఆశయంతో వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం భావితరాలకు వినూత్న విధానంలో వైద్య సేవలు అందించేందుకుగాను మార్గదర్శకం కాగలరని జిల్లా జిల్లా స్పందన శరీర, అవయవదాన సంస్థ గౌరవ అధ్యక్షులు, సామాజికవేత్త గుండా రమేష్ తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక బాలాజీ నగర్ నివాసి రామ తార (85) వయోభారంతో పరమపదించిన ఆమె పార్థివదేహాన్ని వారి కుమార్తె అల్లుడు పద్మ, వర్ధిల్లు రాములు దంపతులు తమ సంపూర్ణ అంగీకారంతో స్పందన సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలకు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు జి రమేష్, మిట్ట కోళ్ల కోటయ్య, కోశాధికారి హనుమాన్ల పిచ్చిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బాసినపల్లి మల్లయ్య, సమీప బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి బాటలో తనయుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

భానుపురి/ సూర్యాపేట టౌన్



రాజకీయాలకు అతీతంగా మానవత్వానికి పెద్దపీట వేస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం తమ కుటుంబ సంప్రదాయమని మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి నిరూపించుకోగా ఆయన తనయుడు ఏఐసీసీ సభ్యుడు రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి మరోసారి చాటిచెప్పారు.జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసు కున్న వెంటనే రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి నాయకులతో కలిసి ఆయన నివాసానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.తర్వాత జరిగిన అంత్యక్రియల్లో ఆయన స్వయంగా పాడె మోశారు. ఆయనతో పాటు రాష్ట్ర నాయకుడు పోతు భాస్కర్ కూడా పాడె మోశారు. సాధారణంగా బంధువుల్లో కొందరు సైతం పాడె మోయడానికి వెనుకడుగు వేసే సందర్భాలు ఉంటాయి. అలాంటిది ఉన్నత స్థాయిలో ఉన్న రాజకీయ నాయకులు స్వయంగా పాడె మోసి అంత్యక్రియల్లో పాల్గొనడం అక్కడికి వచ్చిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ నాయకులను కదిలించింది.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

-24 వార్డులో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



భానుపురి/సూర్యాపేట టౌన్

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని స్థానిక కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 24 వ వార్డులో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో 17వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం తొమ్మిదవ రోజు గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిదవ రోజు చివరి రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు కమిటీ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ తొమ్మిది రోజులు సేవలందించిన భక్తులకు మహిళలకి యువకులపై ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు.

# కులమతాలకు అతీతంగా అన్నదానం అభినందనీయం



భానుపురి/సూర్యాపేట టౌన్

కులమతాలకు అతీతంగా అన్నదానం నిర్వహించడం అభినందనీయమని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 31వ వార్డు తిరుమల నగర్ రోడ్డు నెంబర్ 31లో ఎస్పీ నరసింహ స్పెషల్ గన్‌మెన్ నాగుల్‌మీరా సమీనా ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలు సైతం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అన్నదానం నిర్వహించడం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ముస్లింలు సైతం పాల్గొని అన్నదానం చేయడం మతసామరస్యానికి చక్కని నిదర్శనమన్నారు. ప్రజలంతా సోదరభావంతో ఉత్సవాలను జరుపుకోవాలని, వినాయక నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయం





**-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా**

**-కౌన్సిలర్ నాగుల వాసు**

భానుపురి /సూర్యాపేట టౌన్

జిల్లా కేంద్రంలోని 33వ వార్డు విద్యానగర్ గణేష్ చౌరస్తా లో గణనాథుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, బుక్ బ్యాలెన్స్ నిర్వహించిన మూడు పోటీల్లో ఉయ్యాల నేహాశ్రీ ప్రథమ స్థానంలో గెలుపొందటం అభినంద నీయమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, 33 వార్డ్ కౌన్సిలర్ నాగుల వాసు అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం రాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకోని విలువైన సమయాన్ని వృధా చేయకుండా సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ పోటీతత్వంతో ముందుకెళ్లి భవిష్యత్తులో స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో గణేష్ విగ్రహ దాత గొట్టెముక్కల శ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ కమిటీ గౌరవ అద్యక్షులు పెద్దిరెడ్డి రాజా, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇండ్ల ధనమూర్తి, వుప్పల శ్రవణ్ కుమార్, వీర బ్రహ్మాచారి, పెద్దిరెడ్డి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మిట్టపల్లి మురళయ్య కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



కట్టంగూర్, సెప్టెంబర్ 22:

మండల పరిధిలోని దుగినెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మిట్టపల్లి మురళయ్య కు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ల చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండే ఉపాధ్యాయునిగా పేరు ఉన్న మురళయ్య ఎక్కడ పని చేసిన తన పనితీరుతో ప్రత్యేక గుర్తింపు పొందుతుంటారు. ఉత్తమ రీతిలో విద్యాబోధన చేయడంతో పాటు పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుంటారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు కూడా వివిధ సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తుంటారన్న గుర్తింపు సాధించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో అవార్డు సాధించడం తన బాధ్యతను మరింత పెంచినట్లు అయిందన్నారు. తనకు సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన నందికొండ మున్సిపల్ కౌన్సిలర్లు

భానుపురి/నాగార్జునసాగర్ టౌన్:



నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ పరిధిలోని కొత్త బ్రిడ్జి వద్ద వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి అధికారులు చేపట్టిన ఏర్పాట్లను మున్సిపల్ కౌన్సిలర్ల బృందం సోమవారం పరిశీలించింది. నిమజ్జనానికి వచ్చే భక్తులు, వినాయక మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిం చేందుకు చేపట్టిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. నిమజ్జన ప్రదేశంలో భక్తుల రాకపోకలు, వాహనాల పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత తదితర అంశాలపై కౌన్సిలర్లు పరిశీలించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు నటువ నరేందర్, మంద గౌతమీ రఘువీర్ బిన్నీ, పయ్యార్ల సాగర్ బాబు, అంగోతు చందూలాల్, జానకి వెంకటేష్, ఈర్ల రామకృష్ణ,పగడాల నాగరాజు, ఒకటవ వార్డు సలహా దారుడు యాడికి రాజగోపాల్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ముజీబ్, సాగర్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 13వార్డ్ ఆర్ టీ సీ కాలనీ లో నవరాత్రి ఉత్సవాలు











**-కుంకుమ పూజలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళా భక్తులు**

**-భక్తులను అలరించిన సహస్ర దీపాళతో గణపతి ఘనంగా హోమం**

భానుపురి/సూర్యాపేట టౌన్

వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శ్రీమాన్ కర్ణంకోట యతిరాజ్యాచార్యులు ఆకాంక్షించారు. మంగళవారం 13వ వార్డు ఆర్ టీ సీ కాలనీ లో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బాల గణపతి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించిన కుంకుమ పూజ, సహస్ర దీపాలంకరణ కార్యక్రమం లో పాల్గొని గణ నాథుని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత-జక్కలి. అర్వపల్లి -శైలజ, లడ్డు దాత-కాల్సాని. నాగరాజు -పద్మ, స్టేజి దాత -దూబని. లింగయ్య -భవాని, డెకరేషన్ &అన్న దాత -రాత్లా. సైదులు -జ్యోతి, ట్రాన్స్పోర్ట్ దాత -లాకావత్. రాజేష్, పులిహోర దాత గంగదారి. సైదులు -సులోచన దంపతులు మరియు అధిక సంఖ్యలో యువతీ,యువకులు, భక్తులు పాల్గొన్నారు.



# ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఉచిత హోమియో వైద్య శిబిరం

**-కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు**






భానుపురి/నాగార్జునసాగర్ టౌన్:

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో ఉన్న కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన రోగులను వైద్యులు పరీక్షించి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. సాధారణ అనారోగ్య సమస్యలతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి తగిన వైద్య సలహాలు, సూచనలు అందించారు. అవసరమైన వారికి హోమియో మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓహెచ్ డాక్టర్ హరికృష్ణ, హోమియోపతి డాక్టర్ అశోక్ కుమార్, యోగ ఇన్స్ట్రక్టర్ నరేందర్ రెడ్డితో పాటు ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్య సేవలు అందించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.